W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

వరంగల్

14-4-2026





05

## మహిళల సాధికారతకు సమగ్ర చర్యలు అవసరం

హైదరాబాదు బంజారాహిల్స్‌లోని తాజ్ కృష్ణ హోటల్‌లో నిర్వహించిన మహిళల సాధికారత పై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ఈ మేరకు సతీష్ ధావన్ స్పేస్ సెంటర్, నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ ఆధ్వర్యంలో మహిళలపై లైంగిక వేధింపుల నివారణ చర్యలపై నిర్వహించిన కార్యక్రమంలో వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య తన ప్రజెంటేషన్ ఇచ్చారు.



## రోడ్డు ప్రమాదాల నివారణలో భాగస్వామ్యులు కావాలి

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు ఈ నెల 13వ తేదీ నుండి 18వ తేదీ వరకు హనుమకొండ, వరంగల్, జనగామ జిల్లాల పరిధిలో నిర్వహించ బడుతున్నాయి.

05

## మక్కల కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### డీసీసీ బ్యాంకు ప్రారంభించిన ఎమ్మెల్యే



04

సంగెం మండల కేంద్రంలో మక్కల (మొక్కజొన్నలు) కొనుగోలు కేంద్రం డీసీసీ బ్యాంకు శాఖను పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందని, రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా పలు కార్యక్రమాలు అమలు చేస్తున్నదని తెలిపారు.

ఆరోగ్యవంతమైన జీవన విధానానికి యోగ

# యోగ భారతీయ సంస్కృతిలో ఒక భాగం

### హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి



యోగ శరీరం, మనసు, ఆత్మ మధ్య సమతుల్యతను సాధించే మార్గమని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అన్నారు. ప్రజాపాలన-పురోగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో యోగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ స్వయంగా యోగాసనాలు చేసి పాల్గొన్న వారిలో ఉత్సాహాన్ని నింపారు. - మహా వరంగల్ బ్యూరో



03



# అనారోగ్యంతో సీనియర్ మహిళ మోర్చా నాయకురాలు

**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ జిల్లా లోని 14 వ డివిజన్ కు చెందిన బిజెపి మహిళ మోర్చా నాయకురాలు పిట్ట సరస్వతి తీవ్రమైన కిడ్నీ ఇన్ఫెక్షన్ తో బాధపడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకటరమణ సోమవారం వారి స్వగృహానికి వెళ్లి వారి ఆరోగ్య సమాచారాన్ని తెలుసుకొని వారికి వాక్ ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ వన్నాల వెంకటరమణ మాట్లాడుతూ వాక్ సమైక్య ఫౌండేషన్ గత 16 సంవత్సరాల నుండి పేదలకు సహాయం కొరకు స్థాపించి, సుమారు 600 పైగా కుటుంబాలకు వర్ధన్నపేట నియోజకవర్గం లోని పలు గ్రామాలలో నెలకు 10 కిలోల ఉచిత బియ్యం, ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించడం తో పాటు వారి కంటి చూపు కొరకు ఆపరేషన్లు చేయించడం జరిగింది. అంతేకాకుండా తల్లిదండ్రులను కోల్పోయిన అనాథ పిల్లలు, పేద పిల్లలు చదువుల కొరకు ఆర్థిక సహాయం అందించడమే కాకుండా ప్రభుత్వ పాఠశాలలో ఉచిత నోట్ బుక్స్ పంపిణీ, అనారోగ్యం తో ఉన్న పేదవారికి వారి చికిత్స కోసం ఆర్థిక సహాయం వంటి ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బన్న ప్రభాకర్, సీనియర్ నాయకులు ఎరుకల రఘునారెడ్డి , ఎస్సీ మోర్చా నాయకులు మాదాసు రాజు , దామెర సదానందం ,దండు చక్రపాణి ,తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.



# చిన్నారులకు స్నేహ హస్తం అందించిన సీపీ



**మహా వరంగల్ బ్యూరో:** అరైవ్ ఆలైవ్ కార్యక్రమములో భాగంగా ఎల్కతుర్తి మండలం చింతల్ పల్లి గ్రామ సభకు గ్రామంలోని అడుగిడుతున్న వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ కు స్కూల్ బస్ లో వెళ్ళుతున్న విధ్యార్థులు ఒక్కసారిగా బస్ కిటికీ ద్వారం నుండి పోలీస్ కమిషనర్ తో కరచాలనం కోసం విధ్యార్థులు తమ చిట్టి చేతులను ముందుకు చాచగా పోలీస్ కమిషనర్ సైతం వెంటనే స్పందించి చిన్నారులకు కరచాలనం చేస్తూ ముందుకు సాగిపోవడంతో విధ్యార్థులు ఒక్కసారిగా కేరింతలతో బస్ లో సందడి చేశారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై దృష్టి సారించండి



**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ జిల్లా కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ప్రజల నుండి వినతి పత్రాలను స్వీకరించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చి దరఖాస్తులు సమర్పించారు. అందిన వినతి పత్రాలను పరిశీలించిన కలెక్టర్, సంబంధిత శాఖల అధికారులతో దరఖాస్తుదారుల సమక్షంలోనే చర్చించి సమస్యలపై వివరాలు తెలుసుకున్నారు. ప్రజావాణిలో అందిన వినతులను ఆలస్యం చేయకుండా త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మొత్తం 166 దరఖాస్తులు అందాయని, అందులో రెవెన్యూ శాఖకు 74, జీడబ్ల్యూఎంసీ కు 25, ఇతర శాఖలకు 67 దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారు. రెవెన్యూ శాఖకు సంబంధించిన దరఖాస్తులు అధికంగా వచ్చిన నేపథ్యంలో వాటిని సంబంధిత తహసీల్దార్ల కు ఎండార్స్ చేసి వేగవంతంగా పరిష్కారం కల్పించాలని సూచించారు.ప్రజావాణిలో జూమ్ వీడియో కాల్ ద్వారా సంబంధిత మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవో లతో నేరుగా సమన్వయం చేసి, దరఖాస్తుదారుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని తక్షణ చర్యలు చేపట్టారు.అదేవిధంగా వృద్ధులకు సంబంధించిన దరఖాస్తులను శిశు సంక్షేమ, వయోవృద్ధులు సంక్షేమ శాఖతో పాటు సఖి సెంటర్ కోఆర్డినేటర్ శ్రీలతకు పంపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా శాఖల్లో పెండింగ్ లో ఉన్న ఫైళ్లను ఎప్పటికప్పుడు క్లియర్ చేస్తూ ప్రజలకు వేగవంతమైన, పారదర్శక సేవలు అందించాలని జిల్లా అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తుదారుల కు అరటిపండ్లు, మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు (రెవెన్యూ) సంధ్యారాణి, (లోకల్ బాడీ), డీఆర్ఓ విజయలక్ష్మి, వై.వి. గణేష్, జెడ్పీ సీఈవో రామ్ రెడ్డి, వరంగల్, నర్సంపేట ఆర్డీవోలు సుమ, ఉమారాణి, డీఎంహెచ్ఓ డా. సాంబశివరావు, డీపీఓ కల్పన తదితర జిల్లా అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# యోగ భారతీయ సంస్కృతిలో ఒక భాగం

## ఆరోగ్యవంతమైన జీవన విధానానికి యోగ .. హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి





**మహా వరంగల్ బ్యూరో:** యోగ శరీరం, మనసు, ఆత్మ మధ్య సమతుల్యతను సాధించే మార్గమని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అన్నారు. ప్రజాపాలన--పురోగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో యోగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ స్వయంగా యోగాసనాలు చేసి పాల్గొన్న వారిలో ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, యోగ మన భారతీయ సంస్కృతిలో ఒక ముఖ్యమైన భాగమని, ఇది వేల సంవత్సరాల చరిత్ర కలిగిన జీవన విధానమని తెలిపారు. నేడు యోగ ప్రపంచవ్యాప్తంగా విస్తరించి, అన్ని దేశాల్లో ప్రజలు దీనిని ఆచరిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకుంటున్నారని పేర్కొన్నారు. యోగ కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాకుండా, మనసు, ఆలోచనలు, జీవనశైలిని సానుకూల దిశగా మలిచే శక్తివంతమైన సాధనమని కలెక్టర్ అన్నారు. ప్రతిరోజూ యోగ సాధన చేయడం ద్వారా ఒత్తిడి, ఆందోళనలు తగ్గి, శరీరానికి శక్తి, మనసుకు ప్రశాంతత లభిస్తాయని వివరించారు. ప్రస్తుత కాలంలో ఉద్యోగులు దైనందిన జీవితంలో పని ఒత్తిడితో ఆరోగ్యం పట్ల సరైన శ్రద్ధ వహించకపోవడం వల్ల వివిధ వ్యాధులు దరిచేరుతున్నాయని తెలిపారు. అలాంటి పరిస్థితుల్లో ప్రతిరోజూ క్రమం తప్పకుండా యోగ చేయడం ద్వారా శారీరక దృఢత్వం, మానసిక సమతుల్యత పెంపొందడంతో పాటు వ్యాధులను దూరం చేసుకోవచ్చని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రపంచ వ్యాప్తంగా యోగకు పెరుగుతున్న ఆదరణ మన సంస్కృతికి గర్వకారణమని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ యోగను తమ దైనందిన జీవితంలో భాగంగా అవలంబించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యోగ గురువు రవీంద్ర చారి, జిల్లా పర్యాటక శాఖాధికారి శివాజీ, జిల్లా ట్రెజరీ అధికారి శ్రీనివాసరావు, జిల్లా పౌరసంబంధాల అధికారి ఆయూబ్ అలీ, డీఈ అరుణ,జిల్లా సహకార అధికారి, సంజీవరెడ్డి, డిఎం హెచ్ ఓ డాక్టర్ అప్పయ్య, ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, తదితర శాఖల అధికారులు, సిబ్బంది యోగాభ్యాసకులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

**మహా వరంగల్ బ్యూరో:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 13 నుండి 18 వరకు నిర్వహిస్తున్న రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాల్లో భాగంగా సోమవారం వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద రోడ్డు భద్రత పై అవగాహన కల్పించే గోడపత్రాలు, కరపత్రాలను కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదా లను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్, మద్యం సేవించి వాహనం నడపడం వంటి ప్రమాదకర అలవాట్లను పూర్తిగా నివారించాలని హెచ్చరించారు. ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ఇటువంటి ప్రచార కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖాధికారి శోభన్ బాబు, మోటార్ వాహనాధికారి తదితరులు పాల్గొన్నారు.



# సురక్షిత ప్రయాణం అందరికీ శ్రేయస్కరం

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్





**మహా వరంగల్ బ్యూరో:** వాహనాల పై ప్రయాణించే వాహనదారులు ట్రాఫిక్ నిబందనలు పాటిస్తూ క్షేమంగా ఇంటి చేరుకోవాలని మీ రాక కోసం మీ కుటుంబ సభ్యులు ఎదురు చూస్తారని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యాచరణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజల్లో రోడ్డు భద్రతతో పాటు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించేందుకుగా నేటి నుండి ఈ నెల 18 తేది వరకు చేపట్టిన ఆరైవ్-ఆలైవ్ కార్యక్రమములో భాగంగా ఎల్కతుర్తి మండలం చింతల్ పల్లి గ్రామంలో ఎల్కతుర్తి పోలీసుల అధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామ సభకు వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిథి పాల్గోన్నారు. ఈ సందర్భంగా చింతల్ పల్లి గ్రామంలో ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించే విధంగా వాహనదారులకు అవగాహన కల్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన బైక్ ర్యాలీ వరంగల్ పోలీస్ కమిషనర్, సెంటర్ జోన్ డిసిపి ధార కవిత, స్ధానిక పోలీస్ అధికారులు గ్రామానికి చెందిన ద్విచక్ర వాహనదారులతో బైక్ ర్యాలీలో పాల్గోని గ్రామస్తులను ఉత్తేజ పరిచారు. అనంతరం గ్రామ పంచాయితీ కార్యాలయము అవరణలో ఏర్పాటు చేసిన గ్రామ సభకు పోలీస్ కమిషనర్ పాల్గోని గ్రామస్తులను ఉద్యేశిస్తూ మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు వాహనం నడిపేటప్పుడు అప్రమత్తంగా నడపాల్సి వుంటుందని. ముందుగా వాహనదారులు మద్యం సేవించి వాహనం నడపటంతో పాటు, సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ ప్రయాణించడం ప్రమాదకరమని, ద్విచక్ర వాహనదారుడు తప్పని సరిగా హెల్మెట్ ధరించి వాహనం నడపాలని, హెల్మెట్ ధరించి వాహనం నడపటం ద్వారా ప్రమాదాలకు గురైనప్పుడు ప్రమాద భారిన పడకుండా హెల్మెట్‌తో రక్షించబడుతారని, అలాగే యువత అతివేగంగా వాహనాలను నడిపి మృత్యువాత పడవద్దని. రోడ్డు ప్రమాదాల కారణంగా ఎన్నో కుటుంబాలు వీధిన పడుతున్నాయని. ఈ రోడ్డు ప్రమాదాలు ఎంతో మంది తల్లిదండ్రులకు కన్నీళ్ళకు కారణమవుతున్నాయని. ప్రతి వాహనదారుడు జాగ్రత్తగా వాహనంగా నడపటంతో పాటు, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగివుండటంతో పాటు వాటిని అచరించాలని సిపి తెలియజేసారు. అనంతం చింతల్ పల్లి గ్రామంలోని వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించి రావలని లేదంటే గ్రామంలో ప్రవేశం లేదని గ్రామ సభలో తీర్మానం చేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా గ్రామస్తులకు హెల్మెట్లను పంపిణీలు చేసారు. ఈ కార్యక్రమములో కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి, ఎల్కతుర్తి సిఐ పులి రమేష్, కాజీపేట్, హసన్‌పర్తి ఇన్స్‌స్పెక్టర్లు సుధాకర్ రెడ్డి, చేరాలు, ఎల్కతుర్తి, ముల్కనూర్ ఎస్.ఐలు ప్రవీణ్ కుమార్, రాజు, గ్రామ సర్పంచ్ రజితా రవీందర్, మార్కెట్ చైర్మన్ సంతాజీతో ఇతర పోలీస్ అధికారులు, గ్రామస్తులు పాల్గోన్నారు.



# మక్కల కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### డీసీసీ బ్యాంకు ప్రారంభించిన ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్



**మహా వరంగల్ బ్యూరో:** సంగెం మండల కేంద్రంలో మక్కల (మొక్కజొన్నలు) కొనుగోలు కేంద్రం డీసీసీ బ్యాంకు శాఖను పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందని, రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా పలు కార్యక్రమాలు అమలు చేస్తున్నదని తెలిపారు. మక్కల కొనుగోలు కేంద్రం ప్రారంభం రైతులకు ఎంతో మేలు చేస్తుందని, ఈ కేంద్రం ద్వారా రైతులు తమ పంటలను నేరుగా విక్రయించి సరైన ధరలు పొందే అవకాశం కలుగుతుందని, మధ్యవర్తుల సమస్యలు తగ్గుతాయని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ, రైతులు ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందాలని సూచించారు. డీసీసీ బ్యాంకులో ఎస్‌బీఐ తరహాలో ఆన్‌లైన్ సేవలు అందిస్తే లావాదేవీలు పారదర్శకంగా ఉండటంతో పాటు రికార్డులు భద్రంగా ఉంటాయని, ప్రజలకు మరింత సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. డీసీసీ బ్యాంకు సీఈఓ శ్రీ వజీర్ సుల్తాన్ మాట్లాడుతూ, సంగెం మండలంలో 33వ శాఖను ప్రారంభించడం ఆనందంగా ఉందని, రైతులకు మెరుగైన సేవలు అందించడంలో బ్యాంకు ముందంజలో ఉంటుందని అన్నారు. జిల్లా సహకార అధికారి (డీసీఓ) నీరజ మాట్లాడుతూ, రైతులకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సమర్ధవంతంగా అమలు చేయడంలో డీసీసీ బ్యాంకు కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ సొసైటీ చైర్మన్ కుమారస్వామి, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, సంగెం సర్పంచ్ లలిత, రైతులు తదితరులు పాల్గొన్నారు.





# రోడ్డు ప్రమాదాల నివారణలో భాగస్వామ్యులు కావాలి

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్





**మహా వరంగల్ బ్యూరో:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు ఈ నెల 13వ తేదీ నుండి 18వ తేదీ వరకు హనుమకొండ, వరంగల్, జనగామ జిల్లాల పరిధిలో నిర్వహించ బడుతున్నాయి. ఈ నేపథ్యంలో సోమవారం హనుమకొండ లోని కాలోజి కళాక్షేత్రంలో అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద, కుడా చైర్మన్ వెంకట్రామిరెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ మాట్లాడుతూ, "రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరి బాధ్యత ఎంతో కీలకం. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా అనేక ప్రాణాలను రక్షించవచ్చు. హెల్మెట్ ధరించడం, సీటు బెల్ట్ వినియోగించడం, మితిమీరిన వేగంతో వాహనాలు నడపకపోవడం వంటి ప్రాథమిక నియమాలను తప్పనిసరిగా పాటించాలి. ముఖ్యంగా యువత బాధ్యతాయుతంగా డ్రైవింగ్ చేయాలి. 'అరైవ్ అలైవ్' కార్యక్రమం ద్వారా ప్రజల్లో అవగాహన పెంచి ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యం" అని పేర్కొన్నారు. అనంతరం రోడ్డు భద్రత ప్రాముఖ్యత పై ప్రజా ప్రతినిధులు, అధికారులు మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని సూచించారు. పోలీస్ జాగృతి బృందం , తెలంగాణ సాంస్కృతిక సారథి, కాకతీయ యూనివర్సిటీ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు రోడ్డు భద్రత పై నిర్వహించిన ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకుని, ప్రజల్లో అవగాహన పెంపొందించాయి. అంతకుముందు పోలీసుల ఆధ్వర్యంలో కాళోజి కళాక్షేత్రం ఆవరణలో ఏర్పాటుచేసిన స్టాల్స్ లో వరంగల్ కమిషనరేట్ పలు ప్రాంతాల్లో జరిగిన ఘోరమైన రోడ్డు ప్రమాదాలకు గురైన వాహనాలను ఏర్పాటు చేసి, సదరు వాహనం రోడ్డు ప్రమాదానికి గురి కావడానికి గల కారణాలు, ట్రాఫిక్ పోలీసులు వినియోగించే సామాగ్రిని పోలీస్ అధికారులు ఎమ్మెల్సీ , పోలీస్ కమిషనర్, జిల్లా కలెక్టర్లుకు వివరించారు. ఈ కార్యక్రమంలో డిసిపిలు ధార కవిత, అంకిత్ కుమార్, అదనపు కలెక్టర్లు సంధ్యారాణి, రవి, అదనపు డిసిపి ప్రభాకరరావు, ఏఎస్పీ శుభం, ట్రాఫిక్ ఏసీపీలు సత్యనారాయణ, నర్సింహారావు, ప్రశాంత్ రెడ్డి, జితేందర్ రెడ్డి, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు సీతారెడ్డి, వెంకన్న, సుజాత, టి.టి.సి ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, హనుమకొండ, కేయుసి, సుబేదారి ఇన్‌స్పెక్టర్లు శివకుమార్, రవికుమార్, రంజిత్‌తో పాటు పోలీసు, రవాణా, రెవెన్యూ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, సర్పంచులు, కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.







# మహిళల సాధికారతకు సమగ్ర చర్యలు అవసరం

## వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

### మహిళల సాధికారతకు సీఎస్ఆర్ నిధులు పెంచాలి

మహా వరంగల్ బ్యూరో: హైదరాబాదు బంజారాహిల్స్‌లోని తాజ్ కృష్ణ హోటల్‌లో నిర్వహించిన మహిళల సాధికారత పై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ఈ మేరకు సతీష్ ధావన్ స్పేస్ సెంటర్, నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ ఆధ్వర్యంలో మహిళలపై లైంగిక వేధింపుల నివారణ చర్యలపై నిర్వహించిన కార్యక్రమంలో వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య తన ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల సాధికారతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మహిళలను ఆర్థిక, సామాజిక రంగాల్లో బలోపేతం చేయడానికి పలు సంక్షేమ పథకాలు, స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం, మహిళా సంఘాల బలోపేతం చేస్తుందన్నారు. పలు పెద్ద పెద్ద సంస్థల్లో కూడా మహిళలపై వేధింపుల నివారణకు కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే, మహిళల అభివృద్ధికి కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధులను మరింతగా వినియోగించాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్‌టీపీసీ, ఆర్ఈసీ, ఎన్‌బీసీసీ వంటి సంస్థలు అలాగే థర్మల్ పవర్, మినరల్ రంగాలకు చెందిన సంస్థలు తమ సీఎస్ఆర్ కార్యక్రమాల్లో మహిళల సాధికారతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. మహిళల అభివృద్ధికి పెద్ద మొత్తంలో నిధులు కేటాయిస్తే దేశ, రాష్ట్రాల సమగ్ర అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. డా. బి.ఆర్. అంబేద్కర్ చెప్పినట్లు మహిళల అభ్యున్నతితోనే దేశ అభివృద్ధి సాధ్యమని డా. కావ్య పేర్కొన్నారు. మహిళల సాధికారత కోసం మరింతగా నిధులు వినియోగించాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రానికి కొన్ని పెద్ద సంస్థలు తగిన సీఎస్ఆర్ నిధులు కేటాయించడం లేదని విమర్శించారు. రానున్న రోజుల్లో ఆయా సంస్థలు రాష్ట్ర ప్రభుత్వానికి మరింతగా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పలువురు పార్లమెంట్ సభ్యులు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పాల్గొని మహిళల సాధికారతకు సంబంధించి పలు సూచనలు, అభిప్రాయాలు వెల్లడించారు.






# కిసాన్ న్యాయ సత్యగ్రహ దీక్ష ముగింపు కార్యక్రమం

**మహా వరంగల్ బ్యూరో:** ఏఐసిసి అఖిలభారత యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయభాను చిప్, ఇన్చార్జ్ మణిశర్మ,రోహిణి జైస్వాల్ సూచన మేరకు యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివశరణ్ రెడ్డి ఆదేశాల మేరకు వరంగల్, హన్మకొండ జిల్లాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొరివి పరమేష్ కేఆర్ దిలీప్ రాజ్ , వరంగల్ జిల్లా ఇన్చార్జిలు మనోజ్ , హరి ప్రసాద్, శ్యామిలీ ఆధ్వర్యంలో కిసాన్ న్యాయ సత్యగ్రహ దీక్ష వరంగల్ జిల్లా పోచమ్మ మైదానంలో నిర్వహిస్తున్నటు వంటి ఈ దీక్ష సోమవారం 10వ తేదీ ముగింపుకు చేరింది. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కొరివి పరమేష్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం రైతులపై చేస్తున్న రైతు వ్యతిరేక చట్టాలను వెంటనే వెనక్కి తీసుకొని అమెరికా ఒప్పందాన్ని రద్దుచేసి దేశం లోని రైతులకు పండించిన పంటలకు మద్దతు ధరలను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఇకనైనా బిజెపి మోడీ ప్రభుత్వం గద్దె దిగి రైతులు వ్యతిరేక చట్టాలను రద్దు చేయకుంటే దేశం మొత్తంలో యువజన కాంగ్రెస్ నాయకులు సైనికుల కదిలి ఈ యొక్క కిసాన్ న్యాయ సత్యగ్రహ దీక్షని పెద్ద ఎత్తున ధర్నాలు ర్యాలీలు చేపడతామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రటరీ గోవింద్ శ్వేతా,జాయింట్ సెక్రెటరీ మోడెం ఎల్లగౌడ్, యువజన కాంగ్రెస్ హన్మకొండ జిల్లా జనరల్ సెక్రెటరీ గడ్డం వరుణ్ వర్ధన్నపేట అసెంబ్లీ ప్రెసిడెంట్ ఆవుల పవన్ కళ్యాణ్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ ప్రణయ్, వర్ధన్నపేట సోషల్ మీడియా కోఆర్డినేటర్ జట్టి యుగంధర్ జక్కుల రాహుల్ ఖానాపూర్ మండల ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు భూక్య అనిల్ , కాజిపేట్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోగి క్రిష్ణ హసన్ పర్తి యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వీర సుధాకర్ వైస్ ప్రెసిడెంట్ మంద రాజు సర్పంచ్ లు రాజు, వినోద్, కుమార్, భాను ప్రసాద్ యువజన కాంగ్రెస్ నాయకులు మేడిపల్లి అఖిల్, ఈశ్వర్,నరేష్, అనిల్, పున్నం తదితరులు పాల్గొన్నారు.

